పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

శ్రీ. యస్. సాల్మన్ ఆరోఖ్య రాజ్, ఐ.ఏ.యస్
మిషన్ డైరెక్టర్.

**సర్క్యులర్ నెం. 2915 /సామాజికభద్రత/ D2/ ఉపకారవేతనములు/ 2012-13 తేది :27/01/2016**

విషయము :పట్టణపేదరికనిర్మూలనసంస్థ-సామాజికభద్రతవిభాగము -అన్న అభయహస్తం మరియు జనశ్రీ భీమా యోజన -2014-15 సం.గాను నమోదు చేసికొన్న సభ్యుల యొక్క అర్హత పొందిన పిల్లల కు సంబంధించి ఉపకారవేతనములు తేది,26.01.2016 న లబ్ధిదారుల ఖాతాలకు పంపిణి చేయుట కై సంబంధించి మార్గదర్శకములు జారిచేయుట - గురించి.

సందర్భము: సర్క్యులర్ నెం. 2915 /సామాజికభద్రత/ D2/ ఉపకారవేతనములు/ 2012-13 తేది :22/01/2016

*****

2014-15 సం.లో అన్న అభయహస్తం మరియు జనశ్రీ భీమా యోజనకుకు సంబంధించి నమోదు చేసికొన్న సభ్యుల యొక్క అర్హత పొందిన 66334 మంది పిల్లలకు ఎల్.ఐ.సి వారు శిక్షసహయోగ్ పథకం క్రింద రూ.లు 7,96,00,800/- ఉపకారవేతనము మంజూరు చేసియున్నారు. అన్న అభయహస్తం కు సంబంధించి ఉపకారవేతనము సెర్ప్ నుండి సంబంధిత జిల్లా సమాఖ్య కాల్ సెంటర్ కు పంపించి యున్నారు. మరియు జనశ్రీ భీమా యోజన కు సంబంధించి మెప్మా జిల్లా పథక సంచాలకులకు సెర్ప్ నుండి బదిలీ చేయడం జరిగినది.

పైన తెలిపిన సందర్భము ప్రకారము ఎల్.ఐ.సి వారి ద్వారా మంజూరు అయిన ఉపకారవేతనమును సంబంధిత పిల్లల యొక్క అర్హతలను మరొక్కసారి ధ్రువీకరించుకొని తేది.26.1.2016 న సంబంధిత టి.ఎల్.ఎఫ్ ద్వారా అన్ని పాఠశాల/కళాశాల ఆవరణలో గణతంత్ర దినోత్సవము వేడుకలు పూర్తయిన పిదప పంపిణీ చేయుటకు మార్గదర్శకములను తెలపడము జరిగినది.

ఈ సందర్భముగా వివిధ జిల్లాలనుండి వచ్చిన సమాచారము ఆధారముగా సరిపడా చెక్ పుస్తకాలు లభ్యం కాని చోట బ్యాంక్ ఖాతా యొక్క నెంబర్ ను ఉపకారవేతనము మంజూరు అయిన పిల్లల/తల్లి/తండ్రి దే నని ధ్రువీకరించుకొన్న తరువాత వారి యొక్క ఖాతాలకు నేరుగా 29 /01/2016 లోపుగా బదిలీ చేయవలయునని కోరడమైనది. ఉపకార వేతనము పంపిణీ పూర్తయిన పిదప సంబంధిత హెడ్ మాస్టర్ / ప్రిన్సిపాల్ చే అక్విటేన్స్ పై ధ్రువీకరణ చేయించాలి.

కావున అందరు పథక సంచాలకులు మరియు ఎ. డి. యమ్. సి. (యస్ యస్) లు పైన తెలుపబడిన మార్గదర్శకములను పాటిస్తూ మంజూరయిన ఉపకార వేతనమును పూర్తి పారదర్శకముగా పంపిణీ జరిగేందుకై అవసరమైన అన్ని రకముల చర్యలు తీసుకోనవలసినదిగా కోరడమైనది.

మిషన్ డైరెక్టర్ తరఫున

ప్రతి

పథక సంచాలకులందరికి